
## టీడీపీ నియోజకవర్గ కోఆర్డీనేటర్‌గా వెంకట్ ప్రసాద్



వెంకట్‌ప్రసాద్‌ను అభినందిస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు

**కొడంగల్, మార్చి1(ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డీనేటర్‌గా కోస్గీ పట్టణానికి చెందిన సామాల వెంకట ప్రసాద్‌ను నియమించారు. ఈ మేరకు బుధవారం హైద్రాబాద్‌లో పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ చేతులమీదుగా నియామకపు పత్రాన్ని అందుకున్నట్లు వెంకట్‌ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియో జకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి నాయకుల సమన్వయంతో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న మంత్రి మల్లారెడ్డి

# పిల్లల్లో కష్టపడే తత్వాన్ని పెంపొందించాలి

- మధ్యాహ్న భోజన విషయంలో రాజీ వద్దు
- టీచర్‌గా పని చేయడం మీ అదృష్టం
- ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పెండింగ్‌లను వారంలోపు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పిల్లల్లో కష్టపడే తత్వాన్ని పెంపొందిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షల్లో ముందుకు వెళ్లేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రి మెట్రిక్ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ పెండింగ్‌లపై షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం, విద్యాశాఖ అధికారి రేణుకా దేవిలతో కలిసి సహాయ సంఘిక సంక్షేమ అధికారులు, ఎంఈఓలు, ప్రధానోపాధాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఏప్రిల్ మూడవ తేది నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యాస దీపిక పుస్తకాలను అందించి పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎటువంటి రాజీ పడాల్సిన అవసరం లేదని, ఉపాధ్యాయులు అనుకుంటే పాఠశాలలో మార్పు తీసుకోచ్చే శక్తి మీకు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల పైన నమ్మకాన్ని పెంచే విధంగా ప్రతి పాఠశాలను ఆదర్శ పాఠశాలలు తీర్చిదిద్దేందు దిశగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో





విద్యాభివృద్ధికి కృషి చేస్తే గ్రామస్తులతో పాటు యువత సహకారం కూడా మీకు ఉంటుందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల కృషి వల్ల పాఠశాల బాగుపడితే స్వయం సంతృప్తి చెందాడంతో పాటు సమాజంలో తలెత్తుకొనిలా చేస్తుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే ఒక తరమే నష్టపోతుంది. అనే విషయాన్ని గ్రహించి మెరుగైన విలువలతో కూడిన విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు.

### మధాహ్న భోజన విషయంలో రాజీ వద్దు

మధ్యాహ్న భోజనం విషయంలో ఎటువంటి రాజీ లేకుండా ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనంలో బియ్యం నాణ్యత లోపిస్తే వాటిని తిరిగి పంపాలని కలెక్టర్ తెలిపారు.

### టీచరుగా పని చేయడం అదృష్టం

పిల్లలకు జ్ఞానాన్ని అందించడంలో ఉపాధ్యాయుల ఆవశ్యకత ఎంతో ఉందని కలెక్టర్ తెలుపుతూ...టీచరుగా పనిచేయడం అదృష్టంగా భావిస్తే ప్రధానోపాధ్యాయుడుగా చేయడం ఇంకా అదృష్టమని కలెక్టర్ అన్నారు. ప్రధానోపాధ్యాయులు నిబద్ధత, కరాకండిగా పనిచేసినప్పుడు పాఠశాలలు అభివృద్ధి దిశగా వెళ్తాయని, ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో పనిచేయాలని ఆయన సూచించారు. పరీక్షా సమయాల్లో అధికారుల మెప్పు కోసమో, ఇతరుల కోసమో కాపీయింగ్ చేయించినట్లయితే విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన వారమవుతారని, అలాంటి వాటికి తావునీయకూడాదని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.

### ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌లు పెండింగ్ వద్దు

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్‌లపై ప్రత్యేక దృష్టి సారించి వారం రోజుల్లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు స్కాలర్షిప్ వారి అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. సమావేశ అనంతరం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అభాస్య దీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## ఘనంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 1. ప్రభాతవార్త :** మేడ్చల్ ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీ దాక్షాయని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. మేడ్చల్ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి కళ్యానోత్సవం వేడుకలు గత నాలుగు రోజులుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం రాత్రి ఆలయ మండపంలో వేద పండితులు స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా హోళి పండుగకు వారం రోజులు ముందుగా జరిగే జాతర ఉత్సవాలకు వేలాది మంది పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగానె జరిగిన కళ్యాణోత్సవంలో మంత్రి మల్లారెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మున్సిపల్ ప్రజలతో పాటు, మండలంలోనె ప్రజా ప్రతినిధులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలతో పాటు మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డిలు కూడ కళ్యాణంలో సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దాత్రిక కాశీనాథ్. వీర రాజేందర్, వీరేందర్, రాధాకృష్ణతో పాటు మండల జడ్పీటీసీ శైలజ విజయనందరెడ్డి, నాయకులు శేఖర్‌గౌడ్, నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు కౌడే మహేష్, శివకుమార్, ఉమా నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు గీత మధూకర్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, నాయకులు బాలమల్లేష్, మల్లికార్జున స్వామి, సత్యనారాయణ, విష్ణుచారీ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గూడూరులో ఘనంగా ధ్వజస్తంబ ప్రతిష్టాపన

**కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని గూడూరులో కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ధ్వజ స్తంభాన్ని వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛణుల మధ్య ప్రతిష్టించారు. అదేవిధంగా శివపార్వతుల విగ్రహాలకు నవగ్రహ విగ్రహాలకు గంగా జలంతో అభిషేకం చేయించారు. ఈ ప్రతిష్టాపనలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. శుక్రవారం వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి. కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్టాపనలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలతో గూడూరు గ్రామం శివనామ స్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, ఉపసర్పంచ్ దయానంద్‌గుప్తా, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, సురేష్, భక్తులు తదితరులు ఉన్నారు.



కాశీ విశ్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

## ఘనంగా కల్కిదోన గోపాల స్వామి కల్యాణం

-హాజరైన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
-పలువురు నాయకులు

**తలకొండపల్లి మార్చి1, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గల కల్కి దోన గుట్టపై వెలసిన కల్కిదోన గోపాలస్వామి కళ్యాణోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయం పూజారి పట్టాబి సిద్ధాంతి రామేశర్మ అతని కుమారుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణోత్సవానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ నాయకులు వరప్రసాద్ రెడ్డి, సర్పంచ్ దాసరి కిష్టమ్మలు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి కళ్యాణంలో పాల్గొని అక్షింతలతో స్వామివారికి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవంలో పాల్గొని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిథులందరికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈసందర్భంగా మాట్లాడుతూ...కల్కి దోవ గుట్టపైకి వెళ్లేందుకు రోడ్డు మార్గం లేకపోవడంతో సంగాయపల్లి తండా గేట్ రోడ్డు నుంచి గుట్ట వరకు బిటి రోడ్డు నిర్మాణానికి, గుట్ట నుంచి దేవాలయ సమీపం వరకు రోడ్డు నిర్మించేందుకు 20లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. చుక్కాపూర్ గ్రామ పంచాయతీలో అధికంగా జనాబా ఉన్నందున గ్రామంలో కొత్తగా బ్యాంకు



ఏర్పాటు, పల్లె దవఖాన మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. చుక్కాపూర్ గ్రామంలో గల మల్లప్ప గుట్టపై రోడ్డు కోసం కోటి రూపాయల సిసి రోడ్డు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో మిగిలి పోయిన తండాలలో సిసి రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దేవాలయం పూజారి సిద్దాంతి పట్టాభిరామ శర్మ, కృష్ణమూర్తి, ఐక్యత ఫౌండేషన్ నాయకులు వరప్రసాద్ రెడ్డి, చుక్కాపూర్ సర్పంచ్ దాసరి కృష్ణమ్మ, చెన్నారం సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, బుచ్చిరెడ్డి, ఏమిరెడ్డి, పాండు రంగారెడ్డి, జగన్ రెడ్డి, బాల కుమార్, శేఖర్, తదితరులు ఉన్నారు.

## డ్రోన్‌తో పంటసాగు పద్ధతి లాభదాయకం

- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి

**తాండూరు, మార్చి 1, ప్రభాతవార్త :** డ్రోన్ సహాయంతో పంట సాగు పద్ధతి లాభదాయకంగా ఉంటుందని తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి అన్నారు. బుధవారం తాండూరులోని వ్యవసాయ పరిశోధన స్థానంలో కుసుమ పంటపై డ్రోన్‌తో పిచికారీపై క్షేత్ర ప్రదర్శన, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి, శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్, వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన, విస్తరణ మండలి సభ్యులు ద్యావరి నారాయణ, శాస్త్రవేత్త రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రోన్ యొక్క ఉపయోగాలను రైతులకు వివరించారు. కుసుమ పంటలో డ్రోన్ మందుల పిచికారీపై రైతులకు అవగాహన కల్పించారు. ఏ మోతాదులో నీటిని వాడాలి, రసాయనాలను ఎంత మోతాదులో వినియోగించాలి, పంటపై ఎంత ఎత్తులో డ్రోన్‌తో పిచికారి చేసుకోవాలని తదితర విషయాలను క్లుప్తంగా వివరించారు. తక్కువ నీటితో, తక్కువ సమయంలో ఎక్కువ పంటపొలాన్ని డ్రోన్‌తో పిచికారీ చేయవచ్చని తెలిపారు. డ్రోన్‌తో పంటసాగు పద్ధతి ఎంతో లాభదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రాజేశ్వర్‌రెడ్డి, సుజాత, సందీప్, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్‌తో పిచికారీపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు.

## సాత్విక్ మృతి చాలా బాధకరం...

### - విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, మార్చి 1, (ప్రభాతవార్త) :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి సాత్విక్ అర్థంతరంగా ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధకరమైన విషయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బుధవారం సాత్విక్ మృత దేహానికి షాద్‌నగర్‌లోని అతని ఇంటికి తీసుకురావడంతో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మృతుని స్వగృహానికి వెళ్లి సాత్విక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని తండ్రి నాగుల రాజుతో సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... సాత్విక్ అకాల మరణం అత్యంత బాధకరమని, ముమ్ముందు ఇలాంటివి జరగకూడదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు అంచనా వేయాలని అదేవిధంగా వారి మానసిక పరిస్థితిని గ్రహిస్తూ ఉండాలని అన్నారు. ఇలాంటి ఘటనలు సమాజంలో ప్రజలను ఎంతో కలచివేస్తాయన్నారు. ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న సాత్విక్ ఇలా తనువు చాలించి బలవన్మరణం చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. సాత్విక్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ఖాజాఇద్రీస్, స్థానిక కౌన్సిలర్ మాధురి నందకిషోర్, సీనియర్ నాయకులు రఘుమారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.



సాత్విక్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే.

## అనుమానాస్పదస్థితిలో భవనంపై నుంచి పడి విద్యార్థి మృతి

### -మృతదేహంతో కుటుంబసభ్యుల ఆందోళన..హత్య చేశారని ఆరోపణ



యంనంపేట్‌లో మృతదేహంతో ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం ( ఇన్‌సెట్‌లో మృతుడు చంద్రకాంత్‌సాయి)

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో ఓవిద్యార్థి భవనంపై నుంచి లిఫ్ట్ గుంతలో పడి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీనిధి యూనివర్సిటీ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ముఖేష్ అగర్వాల్ భవనం లిఫ్ట్ గుంతలో పడి యువకుడు మృతిచెందాడని సమాచారం రావడంతో రాత్రి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించామని తెలిపారు. యంనంపేట్‌కు చెందిన మీసాల శంకర్ కుమారుడు చంద్రకాంత్‌సాయి (23) భవనంలో ఫోన్ మాట్లాడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడగా స్థానికులు గాంధీ ఆసుపత్రికి తరలించగా అర్ధరాత్రి 12:23 గంటలకు మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారని సీఐ తెలిపారు. మంగళవారం సాయంత్రం 7 గంటలకు చంద్రకాంత్‌సాయి ఇంటి నుంచి బయటకు వెళ్లాడని 8:30 గంటలకు రైల్వేవంతెన వద్ద స్నేహితునితో మాట్లాడాడని 9:30 గంటలకు భవనంపై లిఫ్ట్ గుంతలో పడి ఉన్నాడని మృతుని తండ్రి శంకర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు. కాగా చంద్రకాంత్‌సాయి మృతిపై స్థానికంగా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ పూర్తి చేసిన అనంతరం శవాన్ని బుధవారం యంనం పేట్‌కు తీసుకురాగా కుటుంబసభ్యులు, బంధువులు, స్థానికులు సర్కిల్ వద్ద ఆందోళనకు దిగారు. చంద్రకాంత్‌సాయి భవనంపై నుంచి కింద పడలేదని ఎవరో పోన్లు చేసి పిలిపించి కొట్టి భవనం లిఫ్ట్ గుంతలో పడేశారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. హత్యకు పాల్పడిన నిందితులను పట్టుకొని శిక్షించి తమకు న్యాయం చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. భవనంలో వాచ్‌మెన్, సీసీ టీవీ కెమెరాలు ఎందుకు లేవని యాజమానిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి ప్రత్యేక పోలీసుల బలగాలతో యంనంపేట్‌లో బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు దర్యాప్తు చేసి న్యాయం చేస్తామని పోలీసులు, ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. డిగ్రీ పూర్తి చేసి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్న చంక్రాంత్‌సాయి మృతిచెందడంతో ఆకుటుంబంలో విషాదం అలుముకుంది. కాగా సాయంత్రం కావడంతో అంత్యక్రియలు నిర్వహించకుండా గురువారంకు వాయిదా వేశారు.

పోచారం మున్సిపల్ బోయపల్లి కొండల్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మి కాశయ్య, నాయకులు మృతుని కుటుంబ భ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈమేరకు మృతుని తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

## నేషనల్ హైవే 44పై ఆక్రమణల కూల్చివేత

-నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేశారని భావన యజమానులు

**కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని వై జంక్షన్ వద్ద నేషనల్ హైవే 44పై మున్సిపల్ సిబ్బంది అక్రమణలు కూల్చివేశారు. స్టార్ గ్రాండ్ బావర్చి, రాఘవేంద్ర హోటల్, ఐసీఐసీఐ బ్యాంక్, వైపై బావర్చి ముందు అక్రమంగా నిర్మించిన పాన్ షాప్, జ్యూస్ పాయింట్లు మొదలగు వాటిని మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. అయితే మున్సిపల్ సిబ్బంది గతంలోనే కూల్చివేతలు చేపట్టి తొలగించుకోవాలని ఆయా భవనాల యజామానులకు సూచించారు. అయినా తొలగించకపోవడంతో మున్సిపల్ సిబ్బంది జేసీబీ సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. ఆయా షాపులో యజమానులు మున్సిపల్ వారు నేషనల్ హైవే 44పై షాపులకు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలేంటని ప్రశ్నించారు. కావాలని తమ బిల్డింగ్‌లను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. చాలా చోట్ల రోడ్డు ఆక్రమణకు గురైన పట్టించుకోవడంలేదన్నారు. కేవలం మా భవనాలను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు.



అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న జేసీబీ

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### ..జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 1, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పకడ్బంధీగ నిర్వహించాలని, జిల్లాలో 14పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వాహణపై సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను జిల్లా అధికారులు అందరు సమన్వయంతో ఉండి పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 13వ తేదీన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున జిల్లా వ్యాప్తంగ 14పోలింగ్ కేంద్రాలకుగాను 8పోలింగ్ కేంద్రాలను కీసరలో, 6పోలింగ్ కేంద్రాలను మల్కాజ్‌గిరిలో ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగ 6,536మంది ఉపాధ్యాయులు ఓటర్లుగ ఉన్నారని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు ద్వారా ఎన్నికలు నిర్వహించటానికి ఎన్నికల కమిషన్ నిర్ణయించినందున అందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు పోలింగ్ కేంద్రాల్లో అవసరమగు సిద్దంగ ఉంచాలన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరుగుతాయని, అందుకు సంబంధించి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం, వెబ్‌కాస్టింగ్, విద్యుత్ సౌకర్యం, మౌళిక సదుపాయాలు కలినపంచాలన్నారు. ఎన్నికలకు ముందుగా పోలింగ్ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. కలెక్టరేట్‌లో పోలీస్‌బందోబస్తుతో బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, సామాగ్రిని ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. పోలీసు అదికారులు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లింగ్యానాయక్, ఎన్నికల అధికారులు పాపిరెడ్డి, రంగాచారి, సెక్టోరియల్ అధికారులు, నోడల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వాహణపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న డిఆర్ఓ లింగ్యానాయక్.

# తుర్కపల్లిలో కాంగ్రెస్ నాయకుల నిరసన

**శామీర్‌పేట, మార్చి 1, ప్రభాతవార్త**
తుర్కపల్లి గ్రామంలో రాజీవ్‌రహదారిన కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నిరసనలు తెలియజేశారు. టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డిపై భూపాలపల్లిలో అధికార బిఆర్ఎస్ పార్టీ వారు దాడిచేయటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షులుగా రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తుంటే అధికార పార్టీకి భయం అవుతుందని అర్థం అవుతుందని దీంతోనే దాడులకు దిగుతున్నట్లు స్పష్టం అవుతుందని టిపిసిసి కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్‌రెడ్డి విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆరిపోయే దీపానికి వెలుతురు ఎక్కువనే విధంగ బిఆర్ఎస్ వారి తీరు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి.వేణుగో పాల్‌రెడ్డి తో పాటు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, మండల నాయకులు మహేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు జి.రాజయ్య, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆర్ అమరేందర్, పలువురు నాయకులు, పాల్గొన్నారు.


తుర్కపల్లిలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలుపుతున్న నాయకుల దృశ్యం

## కంటి వెలుగు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


.పోచారం మున్సిపల్ నారాపల్లి 15 వ వార్డులో కంటి వెలుగు వైద్యశిబిర ప్రారంభోత్సవంలో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 1, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్‌లో కొనసాగుతున్న కంటి వెలుగు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని నారపల్లి 15 వ వార్డులో బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ అబ్బువతి సరితతో కలిసి చైర్మన్ కొండల్ రెడ్డి కంటి వెలుగు వైద్యశిబిరాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కంటి సమస్యలున్న వారు కంటి వెలుగు వైద్యశిబిరానికి విచ్చేసి కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అంధత్వమనేది లేకుండా ఉండేందుకు ప్రభుత్వమే వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్ అబ్బువతి సరిత, నాయకులు అబ్బువతి నర్సింహ, అబ్బువతి స్వామి, మందాడి నరేందర్ రెడ్డి, కంటి వైద్యనిపుణులు శ్రీనివాస్, ఉమా మహేశ్వర్, డాక్టర్ లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రీహరి, సురేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### నాగారం మున్సిపల్‌లో

**కీసర, మార్చి1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు వికాస్‌నగర్ కాలనీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పౌరులందరికి ఐ స్క్రీనింగ్ చేస్తారన్నారు. చూపు లోపాలను సరిదిద్దడానికి అవసరమైన అన్ని కేసులను ఉచితంగా పరీక్షించి కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు. అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు. తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు. మున్సిపల్‌లోని వివిద కాలనీలలోని పేద, మధ్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజులు పాటు నిర్వహించి మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నాగారం మున్సిపల్ 6వ వార్డులోని వికాస్‌నగర్ కాలనీలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**కీసర, మార్చి1, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం "ప్రభాతవార్త" తో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు ప్రజా వ్యతిరేక విధానాలకు ఆద్యం పోస్తూ పేద ప్రజల నిత్యావసర సరుకులపై క్రమక్రమంగా రేట్లు పెంచుతూ సామాన్య ప్రజల జీవన విధానానికి ఉచ్చు బిగిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం రాక ముందు 400 వందల రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఇప్పుడు 1160 రూపాయలు చేసిందన్నారు. పేద ప్రజలకు మళ్లీ కట్టెల పొయ్యి మీద వంటలు చేసుకునే దుస్థితి మోడీ ప్రభుత్వం తెచ్చిందన్నారు. బిజేపీ పాలనలో వంట గ్యాస్, నూనె, నిత్యావసర సరుకులు, ధాన్యపు గింజలు కొనాలన్నా ముచ్చెమటలు పట్టిస్తూ పేద ప్రజలను ప్రశాంతంగా వండుకుని తినే స్వేచ్ఛ లేకుండా చేస్తుందన్నారు. కార్మిక, కర్షక, పేద, మధ్య తరగతి ప్రజలపై కక్ష కట్టి రాక్షసత్వం చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం పెంచిన రేట్లను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటి బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఆందోళకు దిగుతామన్నారు.

## గౌడవెల్లిలోని సుతారి చెరువు శిఖం భూమిని కాపాడాలి

తహసీల్దార్‌కు గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ వినతి


తహసీల్దార్ సరితకు వినతి పత్రం అందజేస్తున్న గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్

**మేడ్చల్, మార్చి 1. ప్రభాతవార్త :**
చెరువు శిఖం భూమిని కాపాడాలని కోరుతూ మేడ్చల్ తహసీల్దార్ సరితకు గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ వినతి పత్రం సమర్పించారు. గౌడవెల్లి గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 346, 347లో గల సుతారి చెరువు శిఖం, ప్రభుత్వ భూమిని సింగిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి అక్రమంగా ఆక్రమించి ప్రహారీగోడ నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అధికారులు స్పందించి వెంటనే చెరువు శిఖం, ప్రభుత్వ భూమిని కాపాడి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

## లాల్‌పహాడ్ కస్తూర్బాలో విద్యార్థినిలతో పనులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 01, (ప్రభాతవార్త):** విద్యాకు కేంద్రంగ నిలువాల్సిన కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలతో పనులు చేయించడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది. మండలంలోని లాల్‌పహాడ్ బాలికల కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుదవారం సాయంత్రం విద్యార్థినిలు పనులు చేస్తు కలిపించారు. పాఠశాల వెనక భాగంలో చెత్త చెదారం గల ప్రాంతంలో పనులు చేయించడం తీవ్ర ఆందోళన రెకెత్తిస్తుంది. ఇటీవల పెద్ద ఎల్కిచర్ల ప్రాథమిక పాఠశాలలో ఓ విద్యార్థిని పాము కాటుకు సంఘటన జరిగిన్నప్పటికి విద్యార్థినిలను పాఠశాల ప్రత్యేక అధికారి రాఘసుధ పనులు చేయించడం ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎంఈఓ కిష్టారెడ్డిని వివరణ కోరగ పాఠశాలలో ఎంజరిగిందో తెలుసుకుంటానని, విద్యార్థులతో పనులు చేయించడం సరికాదని తెలిపారు.


పాఠశాలలో పనులు చేస్తున్న విద్యార్థులు

## అదనపు టీచర్‌కు దాత రూ.20వేలు సహాయం


ఉపాధ్యాయురాలికి నగదు సహాయాన్ని అందజేస్తున్న రవీందర్‌రెడ్డి, తదితరులు

**కొందుర్గు, మార్చి 1, (ప్రభాతవార్త) :**
ప్రభుత్వ పాఠశాలలో అదనపు ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న టీచర్‌కు కొందుర్గు మండల పరిధిలోని మహాదేవ్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రవీందర్‌రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం బుధవారం రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రంలోని గౌడ్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాను బోధించడానికి అదనపు ఉపాధ్యాయురాలు అవసరం ఉంటే పాఠశాల ఉపాధ్యాయులు మండల ప్రజాప్రతినిధుల సహాకారంతో ఒక ఉపాధ్యాయురాలిని నియమించుకొన్నారు. ఆ ఉపాధ్యాయురాలి విద్యాబోధనకు గాను మహాదేవ్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బోడంపల్లి రవీందర్‌రెడ్డి తన తండ్రి మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, మహాదేవ్‌పూర్ గ్రామ మాజీ సర్పంచి అయిన బోడపాటి మధుసూదన్‌రెడ్డి వర్థంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం రూ.20వేల రూపాయలను పాఠశాల ఉపాధ్యాయులు, మండల ఎంఈఓ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలికి సహాయంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు బోడంపాటి రవీందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కిష్టారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉషశ్రీ, శివలింగమ్మ, స్వాతి, అదనపు ఉపాధ్యాయులు పావని, శివలీల, పీఏసీఎస్ ఛైర్మన్ సి.దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎలుగంటి శ్రీధర్‌రెడ్డి, ఎంక్కిరాల సర్పంచి ఆర్.లింగంగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ జగదీశ్వర్‌గౌడ్, ఆకుల మానయ్య, కృష్ణారెడ్డి, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## విద్యార్థుల దశలో సైన్స్ విజ్ఞానం ఎంతో అవసరం

చేవెళ్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి



**మొయినాబాద్, మార్చి, 1 ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యార్థి దశలో సైన్స్‌కు సంబంధించిన విజ్ఞానం ఎంతో అవసరమన్నారు, బుదవారం మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట రెవెన్యూలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల స్వేచ్ఛా పాఠశాలలో సి.వి. రామన్ ఎఫెక్ట్ ఫలితాన్ని అనుసరిస్తూ జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యాక్రమాన్ని ప్రిన్సిపాల్ రమాదేవి చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలనతో, రిబ్బన్‌కట్‌చేసి సైన్స్ ప్రదర్శన ప్రారంభించారు. విద్యార్థులు సైన్స్‌డేలో ఎంతో ఉత్సాంగా పాల్గొని వవిధరకాలైన సైన్స్ ఎగ్సిభిషన్‌ను నిర్వహించారు, ఇందులో విద్యార్డులు తమ సొంతంగా వారి విజ్ఞానంతో మాన్సూన్ హెల్మెట్, పర్యావరణాన్ని రక్షించేవిధంగా సోలార్ ఎనర్జీ, బయోగ్యాస్, మానవ శరీర భాగాలు, కిడ్నీ, రక్తనమూనాలు, కిరణజన్య సంయోగ క్రియ, భాష్పోత్సేకం, మూత్రపిండం డిసెక్షన్, ఉపయోగకరమైన భాక్టీరియాలు మొత్తం 44 నమూనాలను ప్రదర్శించారు, వంటి ప్రాజెక్టులను తయారుచేశారు, ఆందరిని ఆకర్షితులను చేశారు, విద్యార్డుల యొక్క సైన్స్ విజ్ఞాన ప్రాజెక్టులను సందర్శించి ప్రిన్సిపాల్ రమాదేవి, అభినందించారు, ఈ నమూనాలను వీక్షించడానికి జిల్లాపరిషత్ ఉపధ్యాయులు పి.ప్రవీణ్ కుమార్, బాల్‌రాజ్, జోత్తిరెడ్డి, ఎమ్ రవిందర్ రెడ్డి, సత్యనారయణ, వార్త విలేకర్ శ్రీధర్ నాయకులు సందర్శించి విద్యార్థులను, ఉపాద్యాయులను ప్రత్యేకంగా అభినందించారు, అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ విద్యార్ది దశలోనే వారి నిత్యజీవితంలో సైన్స్ ఖచ్చితంగా అవసరమన్నారు, విద్యార్డులు వారి జీవితంలో అవసరం వచ్చే చాల విషయాలను కనుక్కోవాలని తెలిపారు, విద్యాదశలో సైన్స్ విజ్ఞానం ఎంతో అవసరమన్నారు, జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఇంత చక్కగా విద్యార్థులచేత నిర్వహింపజేసిన ఉపద్యాయులను అభినందించారు,

## బిజెపి నాయకులపై దాడులకు పాల్పడడం సరికాదు


విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**కొడంగల్, మార్చి1ప్రభాతవార్త**
భారతీయ జనతాపార్టీ నిర్వహిస్తున్న ప్రజాగోస, బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా గత నెల 27 రాత్రి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బందెప్పపై బీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడడం సరికాదని పార్టీ నియోజకవర్గ నాయకులు రాజ్ ప్రభాకర్ అన్నారు. బుధవారం స్దానిక ప్రభుత్వ అతిధి గృహం ప్రాంగణంలో నిర్వహించిన బాజాపా నాయకులు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ప్రేమ అభిమానాలతో అధికారం చేపట్టాలని దౌర్జన్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎవరైతే దాడులకు పాల్పడ్డారో వారిని విడిచిపెట్టేది లేదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో భాజాపా అధికారంలోకి వస్తుందనే అక్కసుతో దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోకపోతే తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ నాయకులు పాండు రంగం, సాయికుమార్, కరాటే శ్రీను, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు సత్తయ్యగౌడ్ మృతి

..అంత్యక్రియలకు ప్రభాకర్‌గౌడ్ ఆర్థిక సహాయం

**శామీర్‌పేట, మార్చి 1, ప్రభాతవార్త**
శామీర్‌పేట ఉమ్మడి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి సత్తయ్యగౌడ్(మూడుచింతలపల్లి) అకస్మాత్తుగ అనారోగ్యంకు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. బుధవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని ఆయన నివాసం వద్ద దూసరి సత్తయ్యగౌడ్ అంత్యక్రి యలు జరిగాయి. దూసరి సత్తయ్యగౌడ్ మృతిచెందారన్న సమాచారం అందుకున్న రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ నివాసంకు విచ్చేసి ప్రగాఢ సంతాపం తెలిపి అంత్యక్రియల కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి బాధిత కుటుంబానికి సానుబూతి తెలియజేశారు. అదే విధంగ మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు జామ్ రవి ప్రగాడ సంతాపం తెలిపి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి సానుబూతి తెలియజేశారు. మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వంగ లక్ష్మారెడ్డి విచ్చేసి ప్రగాఢ సంతాపం తెలియజేసి బాధిత కుటుంబానికి సానుబూతిని తెలియజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేసి అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని దూసరి సత్తయ్యగౌడ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయన గతంలో తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకునిగా పనిచేసి మేడ్చల్ నియోజకవర్గంలోనే గుర్తింపును పొందారు. ఆ తరువాత కొన్నాళ్లకు టిఆర్ఎస్‌లో చేరటం జరిగింది. శామీర్‌పేట ఉమ్మడి మండలంలో గత కొన్నేళ్ల పాటు రాజకీయంగ గుర్తింపు పొందారు. ఆయన మృతిపట్ల పలువురు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## వరిగుంతం గ్రామంలో బిజెపి కార్నర్ మీటింగ్

**కొల్చారం, మార్చి1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో బుధవారం ప్రజాగోస.. బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పాలన గురించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి శ్రీకాంత్‌గౌడ్, సహ ఇంచార్జి శ్రీధర్, బూత్ అధ్యక్షులు అరుణ్, అంజి, బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

### 32వ ఎడిషన్‌ని మెడికాల్ ఎక్స్‌పో నిర్వహణ

శామిర్‌పేట మార్చి1, ప్రభాతవార్త : మెడ్ ఎక్సర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడీకాల్ మార్చి 17 నుండి 19 వరకు హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరుగుతుంది. ఈ మెడికాల్ 32వ ఎడిషన్ సర్జికల్ కాటన్ నుండి అధునాతన ఇమేజింగ్ పరికరాలు, శస్త్రచికిత్స ఉపకరణాల వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుంది. మెడికాల్ వారు షోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్‌స్టార్ట్ కూడా నిర్వహిస్తున్నారు. మెడికాల్‌లో, వైద్యం నిర్వహణ కలిసి మేధోపరంగా ఉత్తే జపరిచే సెమినార్లు, వర్క్‌షాప్‌లు, అస్‌కాన్ఫరెన్స్‌లు, ఆసుపత్రులని నడపడంలోని వ్యాపార అంశాలపై పరిజ్ఞానాన్ని పొందడానికి, వ్యాప్తి చేయడానికి మెడికల్ ప్రెటర్నిటి కోసం ఓపెన్ డిస్కషన్ సెషన్‌లని అందిస్తుంది. మెడికాల్ బ్రెయిన్‌స్టార్మ్‌లోని ఇంటరాక్టివ్ హెల్త్‌కేర్ ఇంటెలిజెంట్సీయా క్లుప్తంగా జ్ఞానాన్ని అందిస్తుంది.

### పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మార్చి 1 ప్రభాతవార్త:** పేదింటి ఆడపడుచు వివాహానికి బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రఘువీర్‌రామిరెడ్డి పుస్తె మెట్టెలను అందజేశారు. చిన్నఘనపూర్ గ్రామానికి చెందిన మంగలి కేశయ్య, నిర్మల దంపతుల కుమార్తె స్వాతి వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీర్‌రామిరెడ్డి పుస్తె మెట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంల బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, శక్తి కేంద్రం ఇంచార్జి రవికాంత్, బూత్ అధ్యక్షులు జోగిపేట బాబాగౌడ్, జిల్లా నాయకులు అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వరం కంటి వెలుగు : సర్పంచ్

**కొల్చారం, మార్చి1 ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఒక్కరికీ వరంగా మారిందని కొంగోడ్ గ్రామ సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్ అన్నారు. మండల పరిధిలోని కొంగోడ్ గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి మంజుల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి మందులు, కంటి అద్దాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సౌజన్య, కంటి వెలుగు సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**గజ్వేల్, మార్చి 1 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగపల్లిలో బుధవారం జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కౌన్సిలర్లు రజితగౌడ్, కూరాకుల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య శాఖ ఏడి డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ నట్టల నివారణ మందు వేయడంతో గొర్రెలు, మేకలలో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. అంతేకాకుండా జీవాలు ఆరోగ్యంగా బలంగా ఉండడంతోపాటు వివిధరకాల వ్యాధులు ప్రబలకుండా నివారిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందును గొర్రెలు, మేకల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్, హాజీ పాల్గొన్నారు.

### రేవంత్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

-డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి 1 ప్రభాతవార్త:** భూపాలపల్లిలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ గూండాలు దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాసామ్యంలో భౌతిక దాడులు చేయడం, సభలను, సమావేశాలను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని, రేవంత్‌రెడ్డి చేపట్టిన యాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేకే దాడులకు దిగుతున్నారని ఆయన ఆరోపించారు. ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఇలాంటి దాడులకు వెనుకడుగు వేయారన్నారు. ప్రజల నుండి వస్తున్న స్పందనతో ఇంకా రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతామని అన్నారు. ఏదిఏమైనా వచ్చే కొత్త సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

### అవసరాలకు అనుగుణంగా అందించడమే లక్ష్యం

మార్చి1, ప్రభాతవార్త : సాంసంగ్ కొత్త పిసి లైనప్, గాలక్సీ బుక్ 3 ప్రో 360, ఫిబ్రవరి 24 నుండి విక్రయంలోకి వచ్చాయి. అంతరాయం లేని బహుళ పరికరాల కనెక్టివిటీ మరియు వారి ఉత్పాదకత మరియు సృజనని ఒక స్థాయిపైకి తీసుకెళ్లడానికి ప్రీమియమ్ హార్డ్‌వేర్ కావల్సిన వారికి గెలాక్సీ బుక్3 సీరిస్ రూపొందించబడింది. ఈ అంతా కొత్తదైన గెలాక్సీ బుక్ 3 సీరిస్, సాంసంగ్, అమెజాన్ మరియు ఎంచుకోబడిన రిటైల్ ఔట్‌లెట్స్‌లో అందుబాటులో ఉంటుందని వినియోగదారుల ఆకాంక్షలని మరియు అవసరాలని మనస్సులో పెట్టుకుని క్రింది స్థాయి నుంచి గెలాక్సీ బుక్ 3 సీరిస్ నిర్మించబడిందని వెల్లడించింది.

## ఘట్‌కేసర్ ఏడిఈగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ


ఘట్‌కేసర్ ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంట్రాక్ట్ సిబ్బంది

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ విద్యుత్ ఏడిఈగా శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై వచ్చారు. ఈమేరకు ఘట్‌కేసర్ ఉపకేంద్రంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏడిఈగా విధులు నిర్వహించిన కేపీ.శ్రీనివాస్‌రెడ్డి రంగారెడ్డి మాస్టర్‌ప్లాన్‌గా బదిలీ కాగా మాస్టర్‌ప్లాన్ విభాగం నుంచి శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా విద్యుత్ సిబ్బంది నూతన ఏడిఈతో పాటు బదిలీపై వెళ్తున్న ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని నూతన ఏడిఈ పేర్కొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన గురుకుల ఉపాధ్యాయుడు


ఉపాధ్యాయుడు కొట్టడంతో విద్యార్థి గౌతమ్ శరీరంపై వచ్చిన వాతలు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 01, (ప్రభాతవార్త):**
విద్యా బుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని చితకబాది తన కర్కశత్వాన్ని ప్రదర్శించాడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ బిసి గురుకులలో చోటు చేసుకుంది. ఏడవ తరగతి చదువుతున్న గౌతమ్ తరగతి గదిలో అల్లరి చేస్తున్నాడండు సైన్స్ ఉపాధ్యాయుడు రాజేష్ చితక బాదాడు. దీంతో విద్యార్థికి ఒల్లంత వాతలు వచ్చాయి. ఇందుకు సంబందించిన పోటోలు సోషల్ మిడియాలో హల్‌చెల్ చేస్తున్నాయి. ఈ విషయమై ఆర్‌సీఓ యాదయ్యగౌడ్‌ను వివరణ కోరగా పూర్తి వివరాలు తెలుసుకుని విద్యార్థిని కొట్టిన విషయం నిజమైతే సస్పెండ్ చేస్తామని తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ సహకారంతో అంబలి కేంద్రం ప్రారంభం


అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సందీప్ దేశ్‌ముఖ్

**కొడంగల్, మార్చి1ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపల్ పరిధిలో బుధవారం మున్సిపల్ చెర్మేన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సందీప్ దేశ్‌ముఖ్ ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కీర్తిశేషులు పార్వతమ్మ దేశ్‌ముఖ్ జ్ఞాపకార్ధం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వేసవి తాపం నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు అంబలి ఏంతో దోహదం చేస్తుందన్నారు. వేసవి కాలంలో ప్రతి సంవత్సరం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంబలి కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్బంగా తూం సూరి, అమీర్‌ఖాన్, వెంకట్‌చారీ తదితరులు పాల్గొన్నారు.

### శుభకార్యాలకు సౌకర్యవంతంగా బ్యాంకెట్

**ఘట్‌కేసర్, మార్చి 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, పైళ్ల గోపాల్‌రెడ్డిలు బ్యాంకెట్‌హాలును అందుబాటులోకి తెచ్చారు. నారపల్లి-కొర్రెముల రోడ్డు పక్కన ఓయూకాలనీలో ఏర్పాటు చేసిన ఓజాస్ బ్యాంకెట్ హాలును బుధవారం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, పీర్జాదీగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బైరు రమాదేవిలు ప్రారంభించారు. సామాన్య ప్రజల శుభకార్యాలకు అందుబాటు ధరలో బ్యాంకెట్‌హాలును ఆధునిక సౌకర్యాలు కల్పించి ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోచారం మున్సిపల్ వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డి యానాయక్, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అతిధులను నిర్వహకులు వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిలు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

**బహిరంగ ప్రకటన**
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ జి.మహిపాల్ రెడ్డి తండ్రి లేట్ రామ్ గోపాల్ రెడ్డి, నివాసం: ఇ.నెం.11-33, టెలిఫోన్ కాలనీ, ఆర్.కె.పురం, రంగారెడ్డి జిల్లా వారు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం మునిసిపాలిటీ, అన్నోజిగూడ గ్రామంలోని సర్వే నెం.7 యందు గల ప్లాట్ నెం.6 (ఉత్తర భాగం) మరియు ప్లాట్ నెం.7 (దక్షిణ భాగం)లలో మొత్తం విస్తీర్ణం 288 చ॥గజములుగా గల భూమికి యజమానిగా మరియు స్వాధీనతను కలిగియున్నారు. ఇట్టి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం మునిసిపాలిటీ అన్నోజిగూడ గ్రామములోని సర్వే నెం.7 ప్లాట్ నెం.6 (ఉత్తర భాగం), ప్లాట్ నెం.7 (దక్షిణ భాగం)లలో గల మొత్తం విస్తీర్ణం 288 చ॥గజముల భూమి విషయములో తేది 22.11.2022న బాలగోని శ్రీనివాస్ గౌడ్, తండ్రి కృష్ణా గౌడ్, నివాసం: అన్నోజిగూడ గ్రామం, పోచారం మునిసిపాలిటీ, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వారితో సముచిత విలువకు అమ్మకపు ఒప్పందాన్ని కుదుర్చుకొనియున్నారు. ఇట్టి భూమికి సరిహద్దులు: ఉత్తరం పొరుగువారి ప్లాటు, దక్షిణం: ప్లాట్ నెం.6 యొక్క భాగం, తూర్పు: 30 ఫీట్ల వెడెల్పు గల రోడ్డు, పడమర: పొరుగువారి ప్లాటు. కాగా, పైన తెలుపబడిన బాలగోని శ్రీనివాస్ గౌడ్, తండ్రి కృష్ణా గౌడ్ 22.11.2022 తేదీనాటి అమ్మకపు ఒప్పంద నిబంధనలను పూర్తి చేయనందున ఇట్టి ఒప్పందం రద్దు చేయబడినది మరియు ఒకవేళ ఎవరేని వ్యక్తి ఇట్టి భూమి విషయంలో బాలగోని శ్రీనివాస్ గౌడ్, తండ్రి కృష్ణా గౌడ్‌తో లావాదేవీలు జరిపిన పక్షంలో అట్టిది స్వంత పూచీకత్తు పై ఆధారపడి ఉంటుంది మరియు తదుపరి ఎటువంటి నష్టాలు, పరిణామాలకు నా క్లయింటు ఎటువంటి బాధ్యతలను వహించరు.

**ఎన్. మాధురి,** న్యాయవాది
కార్యాలయం: 9-1-364/1/8/B,
రామాలయం ఎదుట, బాపూఘాట్,
లంగర్‌హౌజ్, హైదరాబాద్-500008,
మొబైల్ నెం.9948664212

**వార్త CLASSIFIEDS**

**డాక్యుమెంట్ పోయినవి**
★ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నల్లవెల్లి గ్రామం సర్వే నెంబర్ 689, 691 ప్లాట్ నెంబర్ 63 సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మాల్ నుండి యాచారం బస్సులో వెళ్తుండగా పోయినది. ఎవరికైనా దొరికిన తెలియజేయాల్సిందిగా కోరుచున్నాము. ఎం. వెంకటేష్, టి. శ్రీనివాస్ గౌడ్ 9030905616.

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## బీఆర్ఎస్ మోసాలను ప్రజల్లోకి తీసికెళ్తున్నాం

**-ప్రజాగోస బిజెపి భరోసాలో బిజెపి నేత శ్రీవర్ధన్ రెడ్డి**


నందిగామలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేత నెల్లీ శ్రీవర్ధన్ రెడ్డి

**నందిగామ మార్చి1,ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లీ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడించాలనే ప్రధాన ఆశయంతోనే ప్రజాగోస,బిజెపి భరోసా కార్యక్రమాన్ని చేపట్టినట్లు బిజెపి రాష్ట్ర నాయకులు,షాద్‌నగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ నేల్లీ శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.మంగళవారం రాత్రి నందిగామ మండల కేంద్రంలో గడ్డమీది శ్రీనివాస్ ముదిరాజ్, అగ్గి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగోస బిఆర్ఎస్ భరోసా కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు...రాష్ట్రంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి బిఆర్ఎస్ ప్రభుత్వం తమ సొంత ప్రయోజనాలను చూసుకుంటుందన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం వారంగా ఘోరంగా ఓడిపోవడం ఖాయమన్నారు.తెలంగాణ ఉదయం పేరుతో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ తన కుటుంబాన్ని బాగు చేసుకోవడం తప్ప తెలంగాణకు చేసిందేవి లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్ ధ్వజమెత్తారు.తెలంగాణను తాకట్టు పెట్టిన కెసిఆర్‌కు తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్,విస్లావత్ మోహన్ సింగ్,సీనియర్ నాయకులు ఎర్రగారి రాములు,ప్యాట అశోక్,ప్రవీణ్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి ,అరవింద్, బాను ప్రకాశ్,ప్రశాంత్,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సిఎం సహాయనిధి ఎంతో మేలు



**తలకొండపల్లి మార్చి1,ప్రభాతవార్త :**
సిఎం సహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన బోయ రవికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 42వేల సిఎం సహాయనిధి చెక్కును రవికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద సిఎం సహాయనిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదయ్య,నాయకులు దస్తగిరి,బందులాల్,మస్క వెంకటయ్య,కమార్ గౌడ్,రాఘవేందర్ యాదవ్,రాఘవేందర్ గౌడ్,ఆరిఫ్, రవి,కిరణ్, సుల్తాన్,శేఖర్ యాదవ్,కారోబార్ రవి,ప్రహ్లాద్ గౌడ్,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన గోలీ శ్రీనివాస్ రెడ్డి

**తలకొండపల్లి మార్చి1,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన జోలం కృష్ణయ్య మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలీ శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుమారుడు జోలం విజేందర్‌ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు.అనంతరం 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్డి,ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరమళ్ల సుభాష్,రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ సొప్పరి శ్రీను,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎదుల రాజు,సీనియర్ నాయకులు రేణురెడ్డి,శెట్టి రాజశేఖర్,మచ్చేందర్,ప్రశాంత్ రెడ్డి,ఇట్యాల రవీందర్, కిరణ్,నిరంజన్ ,జోలం మల్లయ్య,సాధిక్,రాజవర్ధన్ రెడ్డి,అశోక్,నాగిరెడ్డి,ఉన్నారు.

## నట్టల నివారణ మందులు తాగించాలి


మొత్కుల గూడెంలో నట్టల నివారణ మందులు తాగిస్తున్న పశువైద్య సిబ్బంది

**నందిగామ మార్చి1,ప్రభాతవార్త :**
గొర్రెల,మేకల ఆరోగ్య సంరక్షణలో భాగంగా బుధవారం నందిగామ మండలం మొత్కులగూడ గ్రామంలో వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ సునిత ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులు తాగించారు.గ్రామంలో సుమారు 1708 గొర్రెలు,మేకలకు మందులు తాగించినట్లు ఆమె తెలిపారు.మేకల,గొర్రెల పెంపకందారులు తప్పనిసరిగా మందులు తాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామస్థులు,పాల్గొన్నారు.

## బైరి నరేష్‌కు బెయిల్ ఇవ్వద్దు...

**-భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో కొత్తూర్ పోలీస్‌స్టేషన్‌లో వినతి పత్రం**

**కొత్తూర్, మార్చి 1, ప్రభాతవార్త :**
బైరి నరేష్ అయ్యప్ప స్వామి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు జైలుకు వెళ్లి వచ్చిన అతనికి ఇంకా బుద్ది రాలేదని కొత్తూర్ భజరంగ్‌దళ్ నాయకులు విమర్శించారు. అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను అతన్ని కఠినంగా శిక్షించాలని కోరారు. అతనికి బెయిల్ ఇస్తే శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందన్నారు. మళ్లి అదే రిపీట్‌గా ఇంటర్వ్యూ ఇస్తూ అవమానకారంగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. బైరి నరేష్, రెజ్ల రాజేష్ మాట్లాడడం వల్ల అల్లర్లు జరిగే అస్కారం ఉందన్నారు. గతంలోనే అతనిపై దాదాపుగా 500పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చామని, అయిన అతని ఆలోచన విధానం మారలేదన్నారు. ఇప్పుడు పీడీ యాక్ట్ పెట్టి అతని బెయిల్ రద్దు చేయమని బైరి నరేష్తఓ పాటు రాజేష్, వీళ్లను ప్రోత్సహిస్తున్న వ్యక్తులను కూడా వెంటనే అరెస్టు చేయాలని భజరంగ్‌దళ్, ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల సంయోజక్ శివకుమార్‌చారి, ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్‌చారి, శేఖర్‌గౌడ్, హర్షయాదవ్, ప్రవీణ, అమరేందర్‌రెడ్డి ఉన్నారు.


బైరి నరేష్‌పై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న భజరంగ్‌దళ్, ఏబీవీపీ నాయకులు

# టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై దాడి అప్రజాస్వామికం

**కడ్తాల్,మార్చి 1 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహా నాయకులు మాట్లాడుతూ భూపాలపల్లిలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్నర్ మీటంగ్‌లో దాడిని ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులపై మండిపడుతూ దొంగతనంగా రేవంత్‌రెడ్డి పాదయాత్ర సభలో దూరి దొంగల్లా దాడి చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీకి, ప్రభుత్వానికి మాయని మచ్చ అని విమర్శించారు. పాదయాత్రకు వస్తున్న భారీ ప్రజా స్పందనను చూసి ఓర్వలేక ఈ దాడులు చేస్తున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డిపై ఈ దాడి మీ అహంకారానికి నిదర్శనమని, కాంగ్రెస్ దీనికి భయపడదని, తెలంగాణలో నీ నియంత పాలనకు చరమగీతం పాడేది కాంగ్రెస్ పార్టీ అని హెచ్చరించారు. ప్రజాస్వామ్య బద్దంగా, రాజకీయంగా ఎదురుకోకుండా ఇలాంటి ఉడుత ఊపులకు దాడులకు ఏ ఒక్క కార్యకర్త భయపడరని మేము ఒక్క పిలుపు ఇస్తే మీ ఇళ్లు మొత్తం తగులపెడుతారని హెచ్చరించారు. ఇంకోసారి లాంటి దుశ్చర్యలకు ఇంకోసారి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మా కార్యకర్తలు కష్టపడితే చేయి గుర్తుపై గెలిచి అధికార దాహానికి, డబ్బులకు ఆశప డి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి పార్టీ ప్రభుత్వ అండతో భూకబ్జాలు చేస్తూ ఈ దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు. రేవంత్‌రెడ్డి పాదయాత్రలో బడుగు, బలహీన వర్గాల సామాన్య ప్రజలలో ప్రతిఒక వ్యక్తులను కలిసి వాళ్ల బాధలను సమస్యలను తెలుసుకుంటూ శాంతియుతంగా పాదయాత్ర చేస్తుంటే ఈ పాదయాత్రకు వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక ఈ దాడులను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి, ప్రభుత్వానికి త్వరలోనే ప్రజల మద్దతుతో చరమగీతం పాడుతామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికలలో రాహుల్‌గాంధి, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి అధికారం చేపడతామని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, కో ఆప్షన్ మెంబర్ జాంగీర్‌బాబా, సర్పంచ్ పాండునాయక్, బీచ్యానాయక్, గురిగళ్ల లక్ష్మయ్య, మల్లయ్య, మాల మల్లేష్, మంకి శ్రీను, క్యామ రాజేష్, భానుకిరణ్, మహేష్, శ్రీశైలం, శ్రీకాంత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# స్వర్గీయ రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి : ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి


చేవెళ్ల మండల కేంద్రంలోని స్వర్గీయ రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వెసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, చేవెళ్ల ఎంపిపి విజయలక్ష్మి

**చేవెళ్ళ, మార్చి 1, ప్రభాతవార్త**
స్వర్గీయ రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ రాజేందర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బుదవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అయన విగ్రహానికి పూల మాలలు వెసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సేవలు చేయడం మా అదృష్టం మన్నారు. ఎల్లప్పడు మా కుటుంబాల వెంటనే చేవెళ్ల జనం ఉన్నారని, ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులను కల్పించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. స్వర్గీయ రాజేందర్‌రెడ్డి ఎప్పుడు చేవెళ్ల ప్రాంతంలోనే ఉంటూ ప్రజల సమస్యలపైనే దృష్టి సారించేవారని, అయన అడుగుజాడల్లో నడుస్తూ అయన అశయ సాధనకు తమ కుటుంబం నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, కాలే యాదయ్య, మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం, షాబాద్ జడ్పిటిసి అవినాష్‌రెడ్డి, చేవెళ్ల ఎంపిపి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు వనం లక్ష్మీకాంత్‌రెడ్డి, మర్పల్లి క్రిష్ణారెడ్డి, మాసన్నగారి మాణిక్యరెడ్డి,బ్యాగరి నర్సింలు, మాణిక్యరెడ్డి, మంగళి యాదగిరి, ఘనపురం చింటూ, గుడిపల్లి రవికాంత్‌రెడ్డి,ఎన్ను జంగారెడ్డి, సర్పంచులు జాంగీర్, వెంకటేశంగుప్తా, రమేష్‌రెడ్డి, మాణిక్యరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు అందజేత

**నందిగామ మార్చి1,ప్రభాతవార్త :**
నందిగామ మండలం మేకగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని సంఘిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి బుధవారం విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎ.వి దినేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎ.వి దినేష్ మాట్లాడుతూ....ఉపాధ్యాయ వృత్తిలో పిల్లలకు ఉత్తమ బోధన అంతిస్తూనే సామాజిక సేవలో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు.సేవ దృక్పథం కలిగి ఉన్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహం,సమాజం గుర్తింపునిస్తుందన్నారు.ప్రతి వ్యక్తి సేవ గుణం కల్గి ఉండాలని,అలాంటి వ్యక్తులు ఉన్నపుడే సమాజం వికసిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు,చెగూరు,సంఘిగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన మాదిగ అమరులకు నివాళి


అమరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

**తలకొండపల్లి మార్చి1,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలంలో బుదవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ వద్ద ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఉద్యమ జోహార్లు తెలియజేస్తూ మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాదిగ అమర వీరులకు ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ...మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని లేని యెడల మాదిగ జాతి ఉద్యమని ఉధృతం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతయ్య,నారాయణ, జాన్వెస్లీ, ప్రీను, యాదయ్య,జంగయ్య,సురేష్,శ్రీకాంత్,గిరి, శివ,రవితేజ,మహేష్,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు


పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**తలకొండపల్లి మార్చి1,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన తిరుమలి రాజకుమార్,అంజమ్మ ,మాకం కిషన్ ప్రసాద్ ,కాగుల నరసింహ,మాకం వెంకటయ్య,బైక్ అని నరసింహ ,కడారి పెద్ద యాదయ్యల వరి ,మొక్కజోన్న,వేరుశనగ పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ముఖ్యంగా వరి పంటలో కాండం తొలిచిపురుగు గమనించడం జరిగిందని నివారణకు ఎకరాకు కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలని లేదా కాస్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 4జీ గుళికలు ఎకరాకు 10 కేజీలు లేదా క్లోరంటినిలిప్రోలే 0.4 గుళికలు ఎకరాకు నాలు కేజీలు చొప్పున వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజు,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనాథ్,గ్రామ రైతులు,పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి దైవభక్తి కలిగి ఉండాలి


సతీషన్ నాయర్ గురుస్వామిని సన్మానిస్తున్న మాచన్‌పల్లి గ్రామస్థులు

**షాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరికి దైవభక్తి కలిగి ఉండాలని సతీషన్‌నాయర్ గురుస్వామి తెలిపారు. బుధవారం మండల పరిధిలో మాచన్‌పల్లి గ్రామంలో అయ్యప్పస్వామి సన్నిదానానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన నేరట్ల మహేందర్‌గౌడ్ సన్నిదానం అభివృద్ధి కోసం రూ.2లక్షల విరాళం అందజేశారు. ఈకార్యక్రమంలో గురుస్వామి మర్పల్లి రవీందర్‌గౌడ్, గ్రామస్థులు వెంకటయ్య, సత్యనారాయణరెడ్డి, కుమార్, గిరీష్, సత్తయ్య, సురేందర్, రాజశేఖర్, నరేందర్, శివకుమార్, దేవేందర్,రమేష్, సంతోష్, శ్రీశైలం, విష్ణు తదితరులు ఉన్నారు.

## ఆలయాలకు నిలయాలు నంది వనపర్తి గ్రామం

**: మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి**


ఆలయ ప్రహారీ గోడ నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి

**యాచారం, మార్చి 1 ప్రభాతవార్త**
జిల్లాలో ఎక్కడా లేని విధంగా నంది వనపర్తి గ్రామం ఆలయాలతో విరాజిల్లుతుందని మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నందివనపర్తి శ్రీ సిద్దేశ్వర ఆలయ ప్రహారీ గోడ నిర్మాణాన్ని సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో శంఖుస్థాపన చేశారు. మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి తన స్వంత ఖర్చుతో రూ. 20 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర ్భంగా బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో సిద్దేశ్వరాలయ పునర్నిర్మాణానికి పనులకు తన వంతుగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. నంది వనపర్తిలో ఆలయాల్లో సుమారు అన్ని పునర్నిర్మాణం జరిగాయని, సిద్దేశ్వరాలయం ఒకటే మిగిలిందని, అది కూడా త్వరలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మేడిపల్లి సురేందర్‌శర్మ, జోగిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక


కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశంలో పాల్గొన్న నాయకులు

**యాచారం, మార్చి 1 ప్రభాతవార్త**
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మస్కు నర్సింహ, వర్కింగ్ ప్రెసిడెట్ మోటె శ్రీశైలం పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నూతన గ్రామ కమిటీని, యూత్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎండి అని, ఉపాధ్యక్షులుగా ఈగ లింగారెడ్డి, కార్యదర్శిగా కొండాపురం కృష్ణ, సహాయ కార్యదర్శిగా తలారి వెంకటయ్య, కోశాధికారిగా కంపాలపల్లి మంగయ్య, సలహాదారులుగా బిల్లంపల్లి వెంకటయ్య, కొండాపురం రానారిర్ధ వెంకటయ్య, కావాంజిలయ్య, కొండాపురం యాదయ్యలను ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కారే కుమార్, తలారి మహేందర్, సహాయ కార్యదర్శిగా గుడ్ల మహేష్, కోశాధికారిగా గుడ్లు సంజీవ, బైండ్ల రవీందర్, ప్రచార కార్యదర్శి పోతే వంశీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ నిరంకుశ పాలనను గద్దెదించుదాం

**షాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :**
సీఎం కేసీఆర్ నిరంకుశ పాలనను గద్దెదించుదామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జంగారెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని మాచన్‌పల్లి గ్రామంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో మాచన్‌పల్లి శక్తి కేంద్ర ఇంచార్జి కూతురు మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పూర్తిగా బలహీనపడిందని, బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు కలిసిన బీజేపీని ఓడించలేవన్నారు. బీజేపీతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కిరణ్, నాయకులు హరీష్, శ్రీశైలం, శివ, నవీన్, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శక్తి కేంద్ర ఇంచార్జీ కూతురు మహేందర్

## దైవ చింతన అలవర్చుకోవాలి


పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 1,(ప్రభాతవార్త):**
సమాజంలో ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫీర్జాపూర్ గ్రామంలో మల్లన్నస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఐఖ్యంగ ఉండి దేవాలయాలు నిర్మించుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. పూర్వం నుంచి గ్రామాల్లో భక్తి భావన కలిగివున్న వారు అధికంగ ఉండేవారని ఆయన అన్నారు. నేటి కంప్యూటర్ కాలంలో కూడ గ్రామీణ ప్రాంత ప్రజలు దైవ మార్గంలో నడవడం సంతోషకరమైన విషయమని ఆయన పెర్కొన్నారు. మున్ముందు కూడ అందరు కలసికట్టుగ ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సైయాద్ హాఫీజ్ తదితరులు ఉన్నారు.

## జలశక్తిపై అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 1, (ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుదవారం జలశక్తిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మహేష్‌బాబు మాట్లాడుతూ నేహ్రె యువకేంద్ర రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం మినిస్ట్రి ఆఫ్ యూత్ అఫైర్స్ సపోర్టెడ్ బై మినిస్ట్రి ఆప్ జలశక్తి ద్వార మండలంలోని పది గ్రామాలను ఎంపిక చేశామన్నారు. జలశక్తి ద్వార గ్రామాల్లో చేపట్టబోయే పనులను వివరించారు. ముఖ్యంగ గ్రామాల్లో నీటి నిల్వ పనులు చేపట్టాల్సి ఉంటుందని ఆయన పెర్కొన్నారు. ఉపాధి హామీ ద్వార ఇంకుడు గుంతలు, ఫాం పాడ్లు, నీటి కుంటలను తవ్వించాలని ఆయన తెలిపారు. అనంతరం జలశక్తిపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫిసర్ ఐజయ్య, ఏపిఓ ప్రవల్లిక, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### మాదిగ అమరవీరుల త్యాగాలు వృధా కానివ్వం: ఎమ్మార్పీఎస్


అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**యాచారం, మార్చి 1 ప్రభాతవార్త**
మాదిగ అమరవీరుల త్యాగాలు వృధా కానివ్వమని ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జి కాళ్ల పాండు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ మాదిగలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 28 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరవీరుల త్యాగం మరువలేనిదని, వాళ్ల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని వర్గీకరణ సాధించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. వారి అమరత్వాన్ని మాదిగ జాతి ఎన్నడూ మర్చిపోదని, ఎల్లప్పటికీ రుణపడి ఉంటామని అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిద్దపురం శ్రీకాంత్ మాదిగ, అధికార ప్రతినిధి మూలి మహేష్ మాదిగ, ఉపాధ్యక్షులు మంద లింగం మాదిగ, సీనియర్ నాయకులు కందికంటి ఆనంద్ మాదిగ, యాచారం గ్రామశాఖ అధ్యక్షుడు మస్కు మహేందర్, చౌదర్‌పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ము విక్రమ్, మస్కు బద్రి, పార శంకర్, కొమ్ము ఎల్లయ్య, జోగు మరియమ్మ, జోగు అనసూయ, మస్కు అలివేలు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాచారం, మార్చి 1 ప్రభాతవార్త**
మండలంలోని కొత్తపల్లి, గడ్డమల్లయ్యగూడ ఫీడర్‌ల విద్యుత్ మరమ్మత్తు పనులు, విద్యుత్ తీగలకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొత్తపల్లి, గడ్డమల్లయ్యగూడ, కొత్తపల్లి తండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## అన్ని దానాల కన్న నీటి దానం గొప్పది...

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**కొందుర్గు, మార్చి 1, (ప్రభాతవార్త) :**
అన్ని దానాల కన్నా దాహార్తిని తీర్చే నీటి దానం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంచంద్రపూర్ చౌరస్తాలో మాజీ ఎంపీటీసీ, టీఆర్ఎస్ ఆవిర్భావ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు మహాదేవ్‌పూర్ గ్రామ మాజీ సర్పంచి దివంగత బోడంపాటి మధుసూదన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పంచాయతీ సభ్యులైన బోడంపాటి రవీందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. మధుసూదన్‌రెడ్డి పార్టీ పటిష్టతకు మండలాభివృద్ధి కోసం చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం కొందుర్గులో భారత బజార్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రాజారామేశ్వర్‌రెడ్డి, సర్పంచులు గుర్ల రాంచంద్రయ్య, శరీఫా, జహంగీర్, లింగంగౌడ్, నర్సింహ్మారెడ్డి, రెడ్డి నర్సింలు, దర్గా రాంచందర్, దామోదర్‌రెడ్డి, ఏ.మాణయ్య, రాంచందర్, గోపాల్, గణేష్, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

